# పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేరును ప్రతిపాదిస్తున్న శ్రేణులు

**- పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే వ్యక్తిని అధ్యక్ష పదవి రేసులో కూర్చోబెట్టాలి: మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**వార్తాపత్రిక: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)పినపాక, మే 27:**పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి సీనియర్ నాయకుడు గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డిని నియమించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరులు బలంగా కోరుతున్నారు. పినపాక మండలంలో ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూ ప్రజల మధ్యనే ఉంటున్న నాయకుడిగా శ్రీనివాసరెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని నాయకులు పేర్కొంటున్నారు.మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర విశేషమని కార్యకర్తలు చెబుతున్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ముందుంటారని తెలిపారు.ప్రత్యేకంగా బయ్యారం క్రాస్ రోడ్ కేంద్రంగా స్థానికంగా అందుబాటులో ఉంటూ పార్టీ కార్యకర్తలకు సేవలందిస్తున్నారని మండల నాయకులు పేర్కొన్నారు. పార్టీకి సంబంధించిన ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారని అన్నారు. ఎవరైనా సమస్యతో వచ్చినప్పుడు సమయం చూసుకోకుండా స్పందించే నాయకుడు శ్రీనివాసరెడ్డి అని కొనియాడారు.పార్టీకి కష్టకాలంలోనూ అండగా నిలిచి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు ముందుండి పోరాటం చేస్తున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకునే సామర్థ్యం శ్రీనివాసరెడ్డికి ఉందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన సమయం వచ్చిందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడే మండల అధ్యక్షుడిగా ఉండాలని కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీకి అంకితభావంతో పనిచేసే శ్రీనివాసరెడ్డిని మండల అధ్యక్ష పదవికి నియమిస్తే పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని అభిప్రాయపడుతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేరును సమర్థిస్తున్నట్లు సమాచారం. ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయనకు అధ్యక్ష పదవి ఇవ్వడం ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుతుందని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్థానిక కార్యకర్తల అభిప్రాయాలను గౌరవించి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డిని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని కార్యకర్తలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు. మండలంలో పార్టీని సమర్థవంతంగా నడిపించే నాయకత్వ లక్షణాలు ఆయనలో పుష్కలంగా ఉన్నాయని తెలిపారు.ప్రజల సమస్యలపై స్పందించే నాయకత్వం ప్రస్తుతం అవసరమని, ఆ లక్షణాలు శ్రీనివాసరెడ్డిలో స్పష్టంగా కనిపిస్తున్నాయని కార్యకర్తలు చెబుతున్నారు. పార్టీకి విధేయుడిగా, ప్రజలకు సేవకుడిగా ఆయన కొనసాగుతున్న తీరు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. మొదటి నుండి స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనుచరుడిగా కొనసాగుతూ... మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ముందడుగులు వేస్తున్న శ్రీనివాస రెడ్డికి పినపాక కాంగ్రెస్ పార్టీ మండల బాధ్యతలు అప్పగిస్తే అందరికీ సమాన న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుభూతిపరులు అంటున్నారు. అధిష్టానం గుర్తించి పనిచేసే వ్యక్తికే బాధ్యతలు అప్పగించాలని కోరుకుంటున్నారు.

మొత్తానికి, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి సరైన అభ్యర్థి అని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా అభిప్రాయ పడుతున్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే శేరిలింగంపల్లి ప్రగతి

- రాజకీయాల్లో ఓనమాలు నేర్పిన ఆరాధ్యదైవం ఎన్టీఆర్
- మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానాయకుడు
- తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన కీర్తి చిరస్థాయి
- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మధుర స్మృతులు గుర్తుచేసుకున్న ఆరికెపూడి గాంధీ
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఎదిగానన్న గాంధీ



**శేరిలింగంపల్లి:** తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు.. సంక్షేమానికి సరికొత్త నిర్వచనం చెబుతూ రాజకీయాల్లో నవశకానికి నాంది పలికిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు. ఎన్టీఆర్ అంటే ఒక పేరు కాదు.. ప్రగతికి, పోరాటానికి ఒక సజీవ సాక్ష్యం. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహానాయకుడితో తనకున్న అనుబంధాన్ని శేరిలింగంపల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ మీడియాతో పంచుకున్నారు. ఆయన స్ఫూర్తి, ఆశయాలే తన రాజకీయ ప్రస్థానానికి దిక్సూచి అంటూ ఆయన ప్రవేశపెట్టిన చారిత్రాత్మక సంస్కరణలను గాంధీ అత్యంత భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన వెండితెర ఇలవేల్పు నందమూరి తారక రామారావుతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ నెమరువేసుకున్నారు. మే 28న ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళు లర్పించారు. రాజకీయాల్లో తనకు ఓనమాలు నేర్పిన ఆదర్శమూర్తి ఆయనేనని, ఆయన ఆశయాలు, విలువలే పునాదిగా నేడు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలుపుతున్నట్లు తెలిపారు. ఒక సామాన్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, నేడు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రజాసేవలో ఉన్నానంటే దానికి ఎన్టీఆర్ ఇచ్చిన స్ఫూర్తి, ఆయనతో సాగిన మధుర క్షణాలే కారణమని వెల్లడించారు.

రాముడు, కృష్ణుడు అంటే ఇలాగే ఉంటారనేలా కోట్లాది మంది హృదయాల్లో ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ రూపం అజరామరమని కొనియాడారు. కేవలం వెండితెరకే పరిమితం కాకుండా, రాజకీయాల్లోకి ప్రవేశించి నిఖార్సయిన పేదల పక్షపాతిగా నిలిచారని స్పష్టం చేశారు. పేదవాడి ఆకలి తీర్చడమే పరమావధిగా రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి బృహత్తర సామాజిక పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నతుడని శ్లాఘించారు. పరిపాలనా వికేంద్రీకరణకు అద్దం పడుతూ బ్రిటీష్ కాలం నాటి పాత తాలూకా వ్యవస్థను ధైర్యంగా రద్దు చేసి, మండల వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఆ మహానాయకుడిదేనని గుర్తుచేశారు. దీనితో పాటుగా, సమాజంలో సగభాగమైన మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహాపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆడపిల్లలకు సైతం వారసత్వ ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ చారిత్రాత్మక చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రశంసించారు. ఈ విప్లవాత్మక సంస్కరణల ద్వారా ప్రభుత్వ సేవలను నేరుగా గ్రామీణ ప్రజల చెంతకు చేర్చి, దేశవ్యాప్తంగా భారీ రాజకీయ, సామాజిక మార్పులకు నాంది పలికారని విశ్లేషించారు.ఎన్టీఆర్ ఆశయాల వెల్లువలో ప్రభావితమై రాజకీయాల్లోకి వచ్చిన లక్షలాది మంది యువకుల్లో తాను ముందు వరుసలో ఉంటానని ఆరికెపూడి గాంధీ సగర్వంగా ప్రకటించారు. ఆ మహానుభావుడిని పలు దఫాలుగా ప్రత్యక్షంగా కలుసుకునే అరుదైన అదృష్టం తనకు దక్కిందని, ఆ తీపి గుర్తులు తన జీవితాంతం నిలిచిపోతాయని భావోద్వేగానికి లోనయ్యారు. అసలైన ప్రజా నాయకుడు ప్రజల మధ్య ఎలా ఉండాలి, వారి సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే అత్యున్నత విలువలను ఎన్టీఆర్ ను చూసే నేర్చుకున్నట్లు చెప్పారు. ఆ మహానాయకుడి నీడన రాజకీయ పాఠాలు నేర్చుకోవడం, ఆయన అడుగుజాడల్లో నడవడం తన జీవితానికి దక్కిన అత్యంత అద్భుత వరంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే ఆఖరి వ్యక్తి ఉన్నంత వరకు ఎన్టీఆర్ కీర్తి, ఆయన ప్రతిష్ట అజరామరంగా వెలుగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. నాడు యువతలో ఆయన నింపిన చైతన్యం, నేర్పిన రాజకీయ విలువలను నేటికీ తూచా తప్పకుండా పాటిస్తున్నట్లు చెప్పారు. ఆయన ఆశయాల బలమే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకు తనకు కొండంత అండగా నిలుస్తోందని వివరించారు. ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన చూపిన ప్రజా సంక్షేమ బాటలోనే పయనిస్తూ, నియోజకవర్గ సమగ్ర ప్రగతికి పునరంకితం అవుతామని ఉద్ఘాటించారు.

# గుంజల్ పహాడ్ గ్రామంలో పోలీస్ పికెటింగ్ నిర్వహించాలి

- శివలింగం దొంగిలించిన దుండగులని కఠినంగా శిక్షించాలి.
- అనగారిన వర్గాల ప్రజలారా మనకు వరాలు ఇవ్వని గుళ్లు గోపురాలు మనకెందుకు....?
- మనం అడుగక ముందే వర్గాలు ఇచ్చిన అంబేద్కర్ గుడి కావాలి.



**వార్త పత్రిక షాద్ నగర్ మే27:**అంబేద్కర్ జాతర పండుగ నడుపుదాం భక్తి పేరుతో పంతాలు ప్రతికారాలు కక్షలు మనకు వద్దు మన లక్ష్యం మన భవిషత్తు రాజ్యాధికారం కులాల పేరుతో మతాల పేరుతో భక్తి పేరుతో మీ అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోవద్దు.చిన్నోళ్ల అనంతయ్య మాదిగ సామాజిక ఉద్యమ నాయకులు.గుంజల్ పహాడ్ గ్రామంలో జరిగిన సంఘటన చాలా బాధాకరం.తరాతరాలుగా యుగ యుగాలుగ వస్తున్నా అంటరానితనం.అవమానాలు. హత్యలు.హత్యా చారాలు. మానభంగాలు. నేటికీ ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయ్ కానీ స్వాతంత్రమ్ వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా దళితులకు మాత్రం అవమానమే దక్కింది.నా అనగారిన వర్గాల ప్రజలారా ఇప్పటికైన కళ్ళు తెరవండి గుళ్ళు గోపురాలు అంటూ మనల్ని ఇక్కడే తిప్పుతున్నారు. మన పిల్లలు గొడవలకు పోయి కోట్ల చుట్టూ తిరుగుతున్నారు. కానీ వాళ్ళ పిల్లలు మాత్రం పెద్ద పెద్ద చదువులకోసం అమెరికా లాంటి బయట దేశాలకు పంపుతున్నారు. అంటే వాళ్ళ స్వార్ధ రాజకీయాలకోసం మన పిల్లల భవిష్యత్తుని పక్క దారి పట్టించి మందుకు బానిసలుగా చేసి మనలో మనం కొట్టుకునేటట్టు చేసి నడి రోడ్ మీద వదిలేస్తున్నారు. మిత్రులారా ఇది గమనించండి మనకు వాళ్ళ స్వార్ధ రాజకీయాల కోసం జరుపుకునే పండుగలు అవసరమా....? లేక మన పిల్లల భవిష్యత్తు అవసరమా.....? మిత్రమా మీరే ఆలోచించండి.

# తుగ్గలిలో బడి పిలుస్తుంది చైతన్య రథం కార్యక్రమాన్ని నిర్వహించిన

**- తుగ్గలి ఎంఈవో రామ వెంకటేశ్వర్లు గౌడ్**
**- మద్దికేర ఎంఈవో రంగస్వామి**




**తుగ్గలి మే 27(వార్తాపత్రిక):-**విద్య ద్వారా కుటుంబంలో వెలుగులు నింపడమే "బడి పిలుస్తుంది "కార్యక్రమం అని తుగ్గలి ఎంఈఓ రామా వెంకటేశ్వర్లు గౌడ్, మద్దికేర ఎంఈఓ రంగస్వామి అన్నారు. బుధవారం తుగ్గలిలో బడి పిలుస్తుంది చైతన్య రథం పై ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను గురించి వివరించారు.ఏంఈవోలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు,నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫాంలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏంఈవోలు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్సిఓ కోఆర్డినేటర్ బాపూజీ, తుగ్గలి పాఠశాల హెచ్ఎం
రామానాయుడు, సీఆర్పీలు నాగేష్,
వీరంజి, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**- బోయ లింగస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి**



**చౌటుప్పల్, మే 27,(వార్త పత్రిక);**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో అసలైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి, పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు జూన్ లో వచ్చే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లో నిరుపేదలను గుర్తించి ఇండ్లను కేటాయించాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని తెలియజేస్తున్నాము
పస్టు విడతలో జరిగిన అవకతవకలను మళ్ళీ జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉన్నదని తెలియజేస్తున్నాము

## చలో పాఖాల కొత్తగూడ ఆదివాసీ పోరు కేక భారీ బహిరంగ సభ ములుగు జిల్లా సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం ,ఊరట్టం గ్రామం

**- తుడుం దెబ్బ మండల కమిటీ అధికార ప్రతినిధి చర్ప నేతాజీ ఆధ్వర్యంలో**

**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :**ఆదివాసి పోరు కేక భారీ బహిరంగ సభ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది.పిలుపునిచ్చిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. మైపతి అరుణ్ అన్న పిలుపే రేపటి మా భవిష్యత్ అంటున్నా ఆదివాసి గుడాలుఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల కమిటీ పర్యటనలో భాగంగా ఊరట్టం గ్రామ పెద్ద మనుషులు మరియు జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం కోటేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి గౌరబోయిన మోహన్ రావు, తాడ్వాయి తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు


# వడదెబ్బతో వృద్ధుడు మృతి:టేకులపల్లి మండలంలో విషాదం



**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 27 :**తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ తగిలి ఒక వృద్ధుడు మృతి చెందిన విషాద సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో చోటుచేసుకుంది.స్థానికులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...టేకులపల్లి మండలం సులానగర్ గ్రామానికి చెందిన సూరేపల్లి జయరామయ్య(62)గత కొన్ని రోజులుగా జిల్లాలో తీవ్రంగా కొడుతున్న వేసవి ఎండల తీవ్రతకు గురయ్యారు.ఎండల వల్ల తీవ్ర అస్వస్థతకు లోనైన ఆయన,నిన్న కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం వైద్యులు సూచించిన మందులు తీసుకుని ఇంటికి తిరిగి వచ్చారు.అయితే,ఇంటికి వచ్చిన తర్వాత జయరామయ్య మరింతగా సొమ్మసిల్లిపోయారు.నిన్న సాయంత్రం ఆయనకు రెండుసార్లు వాంతులు,విరేచనాలు కావడంతో పరిస్థితి విషమించింది.దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను మళ్లీ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ...పరిస్థితి విషమించి బుధవారం తెల్లవారుజామున జయరామయ్య కన్నుమూశారు.మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.జయరామయ్య మృతితో సులానగర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# " ఉప్పత్రాలలో విషాదం "

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ నారాయణ**
**- ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ**



**వార్తాపత్రిక, మహబూబ్ నగర్, మే 27:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పత్రాల గ్రామానికి చెందిన వడ్డెర నగేష్ కుటుంబాన్ని వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ నారాయణ పరామర్శించారు. ఇటీవల జరిగిన విషాద ఘటన నేపథ్యంలో ఆమె బాధిత కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.ఈ సందర్భంగా ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడిన గుంజ రేణుక నారాయణ, బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా రూ.4 లక్షల ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.అనంతరం నగేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు, బండల వెంకటస్వామి, డీసీసీ ఉపాధ్యక్షులు సంజీవ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాండు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్య చంద్రులు ఉన్నంతవరకు చాచా నెహ్రూ కీర్తి నిలిచి ఉంటుంది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు



**కోరుట్ల :**నవభారత నిర్మాత స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి భారతరత్న జవహర్లాల్ నెహ్రూ కీర్తి ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు నిలిచే ఉంటాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు ఈరోజు పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజుల్లో దేశం మొత్తాన్ని లూటీ చేసి దేశ సంపదనంతా కూడా విదేశీయులు ఆంగ్లేయులు దోచుకెళ్ళారని ఆ సందర్భంగా దేశ పరిపాలనా పగ్గాలు చేపట్టిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ తన దూర దృష్టితో దార్శనికతతో దేశ అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి కౌన్సిలర్ కోఆప్షన్ సభ్యులు శ్రీమతి సోగ్రాభి నజ్జు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి ఏఆర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి అమ్మవారి విగ్రహ ధ్వంసం కలకలం

**– పెరుమాండ్ల సంకీసలో ఉద్రిక్తత.. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతల డిమాండ్..**



**డోర్నకల్, మే 27 (వార్త పత్రిక ) :** డోర్నకల్ మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలో అర్ధరాత్రి వేళ ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని ఓ ముస్లిం వ్యక్తి కురాన్ చేతబూని ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమని మానుకోట జిల్లా బీజేపీ కార్యదర్శి ఇందు, కౌన్సిలర్ వ్యాస లక్ష్మీనారాయణ తీవ్రంగా ఖండించారు. ఈ ఘాతుకం గురించి తెలియగానే వారు హుటాహుటిన గ్రామానికి చేరుకొని స్థానికులతో కలిసి ఆందోళన చేపట్టారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... హిందువుల దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని విగ్రహాలను ధ్వంసం చేస్తూ, మతకల్లోలాలు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. నిందితుడు రాత్రి వేళ విగ్రహాన్ని కూలగొట్టి,అక్కడే నిద్రించి, తెల్లవారుజామున పారిపోతుండగా గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేసి పట్టుకున్నట్లు తెలిపారు.
?పక్కనే ఉన్న మసీదు కనపడలేదా, వందల ఏళ్లుగా ఊరిని రక్షిస్తున్న ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని కూల్చడం వెనుక అంతర్యమేమిటి అని వారు ప్రశ్నించారు.ఈ ఘటన హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని,నిందితుడిని కఠినంగా శిక్షించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంజ్యాల అశోక్,
వెంకన్న, కృష్ణారావు, విజయ్,నాగరాజు,హన్మంత్, ఉపేందర్,వెంకన్న, బిజెపి నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నర్సప్పగూడలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

**– బోరు మోటర్ అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**– ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఉపసర్పంచ్ నిరటి రవీందర్**



**వార్త పత్రిక షాద్ నగర్ మే27:**తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నందిగామమండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో తాగునీటికి ఇబ్బంది పడుతున్నారన్న విషయం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తక్షణమే స్పందించి తానే స్వయంగా చొరవ తీసుకొని బోరు మోటారు అందించారు. బుధవారం నాడు గ్రామ సర్పంచ్ రాజేశ్వరి బోర్ కు పూజ చేసి టెంకాయ కొట్టి బోరు మోటర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... గ్రామంలో నీటి సమస్య ఉంది అని తెలిపిన వెంబడే ఎమ్మెల్యే స్పందించి బోరు మోటర్ అందించడం జరిగింది. నేటితో మా నీటి సమస్య తీరినందుకుమా గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో గ్రామ ఉపసర్పంచ్ అప్పల సిద్ధయ్య సత్యం మహేందర్ శేఖర్ కృష్ణ కట్న శేఖర్ బాల్రాజ్ యాదయ్య కాట్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకో టౌన్ వద్దు ఇండస్ట్రియల్ పార్కే కావాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**– రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసి ఎకో పార్క్ ప్రతిపాదన విరమించుకోవాలి కోరిన ఎమ్మెల్యే**



**వార్త పత్రిక షాద్ నగర్ మే27:**షాద్ నగర్ నియోజకవర్గంలోని సిద్దాపూర్ గ్రామంలో ఎకో టోన్ ను ఏర్పాటు చేయవద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని కలిసి కోరారు. సిద్దాపూర్ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఎకో టోన్ ప్రతిపాదనకు పూర్తిగా వ్యతిరేకం అని తెలిపారు. మా ప్రజలు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పడితే ఇక్కడి ప్రజలకు ఉపాధి దొరుకుతుందని భూములు ఇచ్చారు.కానీ ఎకో టౌన్ లాంటి ప్రతిపాదన తెచ్చి మా ప్రాంతాలలో పర్యావరణ సమస్యలను కొని తెచ్చుకోవడానికి సిద్ధంగా లేమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.సిద్దాపూర్ లో ఏకో టౌన్ ప్రతిపాదన వద్దని కోరుతున్నందున ముఖ్యమంత్రికి నివేదిస్తానని తెలిపారు. ప్రజలకు అనుకూలంగా నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# నూతన ట్రాఫిక్ సిఐ శంకరయ్యకు ఘన సన్మానం

**– శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రింట్ మీడియా షాద్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఫణీంద్ర, యూనియన్ నాయకులు**







**వార్త పత్రిక షాద్ నగర్ మే27:**షాద్ నగర్ ట్రాఫిక్ సిఐగా శంకరయ్య నిన్న బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ జర్నలిస్టులు టియుడబ్ల్యూజె (ఐజేయు) యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో కలిశారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర సమక్షంలో జర్నలిస్టులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో పని చేసి మంచి పేరు పొందినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తిరిగి షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరడం సంతోషకరమని అన్నారు. గతంలో ఇక్కడే విధులు నిర్వహించిన అనుభవం ఉన్నందువలన ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరిస్తారని విశ్వసించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా షాద్ నగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ నాయక్, జిల్లా అధ్యక్షులు భాస్కర్, సంయుక్త కార్యదర్శి దర్శన్ గౌడ్, సాయి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డూ అదుపులేని ఇసుక దోపిడి,,,!!

- **జంపన్నవాగులో ఇసుకతవ్వకాలు,,,దళారులతొకుమ్మక్కైన అధికారపార్టి నాయకులు,,,,చూసిచూడనట్లన్న రెవిన్యు అధికారులు,,,ఇసుకతవ్వకాలతొ భూగర్భ జలాలు అంతరించె,,వరిపంటలకు సాగనీరిందక ఎండిపోతుండెఘ,,లబొ,దిబొ మనె రైతులు మొత్తుకునె,,జంపన్నవాగులొతొడి ఒడ్డున కుప్పలుగ పొయడం,,చీకటి పడితె లారీల్లొ మిషన్ల తొ .లారీల్లొ నింపడం,,,మేడారంలొ కొందరువ్యక్తులతొ అధికారపార్టి నాయకులు, వాగునంతా జల్లెడపట్టినట్లుగ ఇసుకతవ్వాకాలు,,మూడుపూవ్వులు ఆరుకాయ లుగా ఇసుకవ్యాపారం**



**ములుగు జిల్లా క్రైంనాడు/నేడు మే 27:** మేడారంలోని జంపన్నవాగులొ ఇసుకవ్యాపారం 3పూవ్వు లు ఆరుకాయలుగాసాగుతుం ది, రోజంతావాగుల లొఇసుకనుట్రాక్టర్లతొ ఒడ్డుకు తరలించి కుప్పలు పోయడం, రాత్రి 6 అయిందంటె లారీలు వచ్చి ఆగుతాయి, జె సి పి మిషన్ తొ లారీల్లొ నింపగ వెల్లుతాయి,ఈవిధంగా లారీలలొ గడసిన 20రోజులుగ ఈవ్వ వహారం నడుస్తుంది ఈవిషయం అన్నిశాఖల అధికారులకు ఇసుకదోపిడి తెల్సిందె సంబంధం ఉన్న అధి కారులకు ఇసుకాసురులు చేతులు తడపగా పట్టిపట్టనట్లుగా నడుస్తుంది భారీమొత్తంలొ ఇసుకమాఫియ మేడారంలొ నడుస్తుంది అధికారులైతె చేతులుకట్టు కట్టుకుని ఉండరుకథ ఎంతొకొంతచేతులు తడిపి ఉంటా రు, అందుకే ఇసుకదోపిడి యదేచ్చగా నడుస్తుంది ఎవరుపట్టి పట్టనట్లు ఉన్నరం టె అందరికి తెలిసిన గారఢీ విధ్యనె అంటున్నారు, లిఅడ్డదారుల్లొ అధికారపార్టీ నాయకులు,,?ఇసుక కావలిస్తె అధికారపార్టి నాయకులు నేరుగా తొలుకొ వచ్చును కథా అడ్డదారుల్లొ చీకటి పడ్డాక లారీల్లొ తరలిం చడం ఎందుకనె ఆరోపనలు వస్తున్నాయి దళారులతొ అధికారపార్టీనాయకులు కుమ్మకై ఇసుకను రవాణా చేయడం ఏమిటి ? అని సర్వత్రప్రశ్నిస్తు న్నారు ఇసుకను యదేశ్చగ దొపిడిచేస్తుంటె పోలీసులు పట్టించు కోరు, రెవిన్యు అధికారులు చూసినట్లుగా ఉండటం, మైనింగ్ అధికారు లు మాట్లాడక పోవడం విడ్డూరంగా ఉందంటున్నారు అధికా రపార్టినాయకులకు సగం దళారులకు సగం అన్నట్లుగ ఉందంటున్నారు అధికారుల కు కూడ తలాకొంచెం అంటెతిలాపిరికెడు అనెచందంగ ఇసుకవ్యాపారం నడుస్తుంది జంపన్నవాగులొ ఇసుకతవ్వ కాలతొ భేగర్భజలాలు అడు గంటి పోతాయని మేడారం రెడ్డిగూడెం,ఊరట్టం, కన్నెపెల్లి కొత్తూరు, గ్రామాలప్రజలు ఆరొపిస్తున్నారు జంపన్నవాగు ఒడ్డునగల భూములు గిరిజన రైతులవి ఇసుకతవ్వేది గిరిజనేతరులు, ఇసుకవ్యాపారం చేస్తుండగ మంత్రికి అప్రతిష్ట తెచ్చెవిధం గా అధికార పార్టినేతలు పాల్పడుతున్నారనె విమర్శ లు వస్తున్నవి,

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**– ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం**

**– జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్లా ఖమర్**




**తుగ్గలి, మే 27 ( వార్తాపత్రిక ):-**గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను స్థానికంగానే వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్లా ఖమర్ పేర్కొన్నారు. బుధవారం తుగ్గలి మండలం జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా గుత్తి ఎర్రగుడి, జొన్నగిరి, పగిడిరాయి గ్రామాలకు చెందిన రైతులు భూ సమస్యలు, సర్వే వివాదాలు, పాస్‌బుక్ సమస్యలు, హద్దుల నిర్ధారణ తదితర అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్లా ఖమర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజావేదిక వంటి కార్యక్రమాల ద్వారా గ్రామస్థాయిలోనే సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో వ్యవహరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామాల్లోనే సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో భూ రికార్డుల నిర్వహణ, సర్వే ప్రక్రియలను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, తహసిల్దార్ ఎస్. రవి, డిప్యూటీ తహసిల్దార్ సుదర్శనం, మండల సర్వేయర్ సుధాకర్, ఆర్ఐ వెంకటరాముడు, వీఆర్వో కాశీ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన పసుపు పండగ మహానాడు

**– మహానాడు తొలి రోజు ఘనంగా ఆరంభమై..బోడబండ మొత్తం పసుపుమయం అయింది**

**– టిడిపి జెండావిష్కరించిన టిడిపి నేతలు**



**తుగ్గలి మే 27( వార్తాపత్రిక ):-**తెలుగుదేశంతో తెలుగువారి తలరాతను మార్చిన నందమూరి తారక రామారావు అని మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి,మాజీ సర్పంచ్ రాతన మనోహర్ చౌదరి, గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి,టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడ్ అన్నారు.బుధవారం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్చ్వల్ విధానంలో నిర్వహించిన మహానాడును ఎల్ ఈ డి లో వీక్షించారు.అక్కడ పసుపు పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ మహిళ సాధికరత కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈ ఉత్సాహం... ఈ ఐక్యత... ఈ ప్రజా ప్రవాహమే తెలుగుదేశం పార్టీ అసలైన బలమని వారు పేర్కొన్నారు.మహానాడు - 2026... 'స్త్రీశక్తి' థీమ్‌తో మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ కట్టుబాటును మరోసారి ఆడుతుందని తెలిపారు.మహిళలకు ఆస్తి హక్కులు ఇచ్చి నిజమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఎన్టీఆర్ గారి ఆశయాలను... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముందుకు తీసుకెళుతున్నారన్నారు. కార్యక్రమంలో ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్ రాయల్, టిడిపి మండల ఉపాధ్యక్షులు వెంకటరాముడు చౌదరి, ఎర్రగుడి వెంకటస్వామి, చంద్రశేఖర్ చౌదరి, ఉప్పర్లపల్లి శ్రీనివాసులు గౌడ్, బాలన్న, మిద్దె వెంకటేశ్వర్లు,మిద్దె కుమార్, మాజీ సర్పంచ్ ఓబులేష్, సంఘాల కృష్ణ,భాస్కర్,సత్య ప్రకాష్,ఏడవలి తిమ్మప్ప, రాంపురం చంద్రన్న,హీరు నాయక్, హనుమంతు నాయక్,రాము నాయక్,మధు బాబు,మీసాల శేఖర్, వెంకటప్ప, మల్లయ్య, జయరాం నాయక్, విశ్వనాథ్, గిరిగేట్ల మల్లికార్జున, ఎద్దులదొడ్డి రవి, హయ్యద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన

**– చిలుకోడు గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మాణం**



**డోర్నకల్ మే 27 (వార్త పత్రిక ) :**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామంలో అంగనవాడి సెంటర్ పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో మహిళా సంఘ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ రాయల వెంకటేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం వెలుగుబాట వీవో సభ్యుల కోసం రూ.10 లక్షలు మంజూరు చేయడంతో భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ రాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేందుకు, వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు భవనాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు పాల్గొని భూమి పూజ నిర్వహించారు. గ్రామాభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర కీలకమని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం కొండ పాపయ్య, మహిళా అధ్యక్షురాలు తేలూరి అనుష, జిపిఓ యుగంధర్, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రమన బోయిన రాజు, పొన్నం సైదులు, బండ్ల విజయ్, రమాదేవి,అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపేట టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**– జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**వార్తాపత్రిక , రాజేంద్రనగర్, మే 27 :** కొత్తపేట కిమ్స్ హాస్పిటల్ లో నిర్మాణ పనుల వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ ప్రావీణ్య రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో కలిసి కొత్తపేట టీమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాస్పిటల్ కి సంబంధించిన పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కందుకూరు ఆర్డివో జగదీశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, పోలీస్, హాస్పిటల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జన గణన కోసం వచ్చే అధికారులకు మీ సహకారం అందించండి

**–జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి**



**వార్తాపత్రిక , రాజేంద్రనగర్, మే 27 :** భారత ప్రభుత్వం జన గణన -- 2027 లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభమయిన మొదటి దశ ఇండ్ల జాబితా, ఇండ్ల గణన ప్రక్రియలో జిల్లా ప్రజలు గణనకు వచ్చే (ఎన్యుమరేటర్లు) అధికారులకు తమ పూర్తి సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం జన గణన -- 2027 ప్రక్రియను రెండు దశలలో చేపడుతోందని అన్నారు. అందులో భాగంగా మొదటి దశలో మే 11 నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన చేపట్టడం జరిగినదని అదనపు కలెక్టర్ వివరించారు. ఇండ్ల గణన కోసం 11.05.2026 నుండి 09.06.2026 వరకు మీ ఇంటి వద్దకు వచ్చే నమోదు అధికారికి మీ పూర్తి సహకారాన్ని అందించి అధికారులు అడిగిన అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. మీరు అందించిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఇండ్ల గణనకు వచ్చే అధికారికి సరైన సమాచారాన్ని ఇచ్చి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలు అధికారులకు సరైన సమాచారాన్ని అందించి సహకరించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి జిల్లా ప్రజలను కోరారు.

